


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 24 అక్టోబర్ 2024 6 పేజీలు


## రైతు శ్రేయస్సు కోసం పాటుపడినప్పుడే

# సహకార సంఘాల లక్ష్యం నెరవేరినట్టు

- ప్రత్యామ్నాయ వ్యాపారాలల్లో సొసైటీలు
- ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి



**నిజామాబాద్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

సహకార సంఘాలు అభివృద్ధి చెందాలంటే అధికారులకు పాలకవర్గాలకు సమన్వయం ఉండాలని, కలిసి పనిచేసి సంస్థను అభివృద్ధి వైపు తీసుకుపోవాలని బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. సహకార సంఘాలు అంటే కేవలం వరి కొనుగోలు చేసి ఎరువులు అమ్మి కొనసాగించడం మాత్రమే కాదని, కొనుగోళ్ల ద్వారానే సంస్థల యొక్క మనుగడ కొనసాగదని ఆయన అన్నారు. సహకార సంఘాలలో వ్యాపారాలు చేసి సంస్థల యొక్క భవిష్యత్తు బలంగా చేయాలని అన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల వాడకంపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలుపాల్సిన బాధ్యత ఉందన్నారు. బుధవారం నిజామాబాద్ డిసిసిబి ప్రధాన కార్యాలయ ంలో రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సొసైటి అధ్యక్షులకు, కార్యదర్శులకు ఒక రోజు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి వద్ద కొనుగోలు విషయంలో ప్రతి సొసైటీ బాధ్యతగా వ్యవహరించాలని (మిగతా 2లో)



## జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీలో

# సభ్యత్వ నమోదు కార్యక్రమాలను చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

ఇండియన్ రెడ్ క్రాస్ లో సభ్యులుగా ఎక్కువ మొత్తంలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా మేనేజ్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. రెడ్ క్రాస్ ద్వారా సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజన్న, చీఫ్ ప్లానింగ్ అధికారి రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, రెడ్ క్రాస్ సొసైటీ నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.






## ఎల్లారెడ్డిలో

# బంద్ సంపూర్ణం...!

2లో

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



## అంగన్వాడి కేంద్రాల్లో సరియైన వసతుల

# కల్పనకి కృషి చేస్తా...

- అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి 2లో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



# కేజీబీవీ అధికారుల బదిలీలు

**మాక్లూర్,అక్టోబర్ 23,సూర్య మేజర్ న్యూస్**

మాక్లూర్ కేజీబీవీ అధికారులు ఎట్టకేలకు బదిలీ అయ్యారు. వరుస ఘటనలకు కారకులైన ఎస్ఓ అనురాధ,ఈశ్వరి ఏఎన్ఎం,సవిత సిఆర్టి,కవిత సిఆర్టి లు వరుస సంఘటనలకు బాద్యులు కాగా (మిగతా 2లో)



# రైతు శ్రేయస్సు కోసం పాటు పడినప్పుడే సహకార సంఘాల లక్ష్యం నెరవేరినట్టు

(మొదటి పేజి తరువాయి)

17శాతం తేమ వచ్చిన తీసుకోవాలని తడి ధాన్యాన్ని ఎండబెట్టి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ గోదాములు నిండిపోయాయని, గోదాంలు సమకూర్చిన తర్వాత ప్రభుత్వం వద్లు కొనుగోలు చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని త్వరలోనే తెరిపిస్తామని, 200కోట్ల వరకు బకాయిలను చెల్లించడం జరిగిందని, రైతులు చెరుకు వైపు కూడా మొగ్గు చూపాలని సూచించారు. చెరుకులో ఏరకమైన విత్తనంపై శాస్త్రవేత్తలు సూచనలు తెలపాలని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు అభివృద్ధి జరగాలంటే కేవలం వరి కొనుగోలు మాత్రమే కాకుండా ఇతర వ్యాపారాలు కూడా చేయాలని సూచించారు. చేపల, కోళ్ల పెంపకం, పూల విక్రయం, పాల విక్రయం వంటి వాటిలో సొసైటీలు విక్రయాలు చేస్తే సొసైటీలకు లాభదాయకంగా ఉంటుందన్నారు. రైతుల నుండి వ్యాపారులు పాలు కొనుగోలు చేసి అధిక శాతం నీళ్లు కలిపి ప్రజలకు అందిస్తున్నారని, చేపలు పెంచడం, కోళ్లు పెంచడంలో సొసైటీలు తమ వంతుగా వరి కొనుగోలు చేసిన విధంగా వాటిని కూడా కొనుగోలు చేసి సప్లయర్ గా ఉండడం ద్వారా సొసైటీలకు లాభాలు చేకూరుతాయని తద్వారా సొసైటీలు బాగుపడతాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ సంస్థలు అభివృద్ధి చెందాలంటే అధికారులకు పాలకవర్గాలకు మధ్య సంబంధాలు దగ్గరగా ఉండాలని అన్నారు. సహకార రంగాల పాత్ర ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్లు ప్రతి సొసైటీలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తూనే సంస్థకు ఆర్థిక లాభం సమకూర్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి ,డిసిఎంఎస్ చైర్మన్తారాచంద్, మార్కెఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, వ్యవసాయ కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఎండి అన్నపూర్ణమ్మ, డిసిసిబి డైరెక్టర్లు, డిసిఎంఎస్ డైరెక్టర్లు, సొసైటీల అధ్యక్షులు అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో బంద్ సంపూర్ణం...!

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్.**

ఆలయాల ధ్వంసం పై ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో హిందూ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం బంద్ విజయవంతం అయింది. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం వ్యాపార వాణిజ్య సంస్థలు ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు బంద్ ను స్వచింద్రంగా పాటించాయి. బంద్ లో బజరంగ్దళ్, విశ్వహిందూ పరిషత్, రామ సైన్యం తో పాటు తదితర సంస్థలు పాల్గొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ కేంద్రం నుండి ప్రధాన కూడళ్ళలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.



# అయోడైజ్డ్ ఉప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు

**లింగంపేట్, సూర్య**

అయోడైజ్డ్ ఉప్పు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని లింగంపేట్ ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు అన్నారు.బుధవారం లింగంపేట్ మండలంలోని లింగంపేట్,పోల్కంపేట్,శెట్పల్లి గ్రామంలో అయోడైజ్డ్ ఉప్పు వాడకంపై గ్రామ ప్రజలకు ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలతో ఇంటింటా



తిరుగుతూ అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అయోడైజ్డ్ ఉప్పు వాడకపోవడం వలన మన శరీరానికి ఎన్నో నష్టాలు కలిగి ముఖ్యంగా పిల్లల వృద్ధికి,మనసుకు చాలా హానికరమని చేస్తుందన్నారు.గొంతు భాగంలో గ్రంధి ఉబ్బడం, జ్ఞాపకశక్తి తగ్గడం, చిన్నపిల్లలు చదువు మీద ఆసక్తి తగ్గి పెద్దవారిలో మరుగుజ్జుతనం వస్తుందన్నారు. గర్భాదరణ సమస్యలు గర్భస్రావం పిల్లల అనారోగ్యంగా పుట్టడం,శారీరక వృద్ధి మందగించడం పిల్లలు వయసుకు తగినంతగా పెరగకపోవడం థైరాయిడ్ గ్రంధి సరిగ్గా పనిచేయకపోవడం, ఉంటుందన్నారు. అయోడైజ్డ్ ఉప్పు వాడకం వల్ల కలిగే లాభాలు పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి



సహాయ పడుతుందని మెదడు పెరుగుదల జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.చదువు మీద ఆసక్తి పెరుగుతు ఆరోగ్యవంతమైన పిల్లలు పుడతారని పేర్కొన్నారు.శరీరంలోని జీవక్రియలు మెరుగు పడతాయని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు,పాలిచ్చే తల్లులు తప్పకుండా వాడాలన్నారు.ఆరోగ్యాన్ని కాపాడు కోవడానికి సహాయపడుతున్న అయోడైజ్డ్ ఉప్పును అందుకే అందరు వాడాలని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల్లో సరియైన వసతుల కల్పనకి కృషి చేస్తా...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సక్షేమశాఖ అధికారులతో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., నియోజకవర్గ పరిధిలోని దాదాపు 59 అంగన్వాడి కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని ఆయా అంగన్వాడి కేంద్రాల్లో సరియైన వసతుల కల్పనకి కృషి చేస్తానని అన్నారు. గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్ వాడిల భద్యత అని గుర్తు చేశారు. మహిళా హక్కులు, పిల్లల హక్కులు కాపాడంలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వద్దనీ అన్నారు. అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కేజీబీవీ అధికారుల బదిలీలు

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వారికీ పనిష్మెంట్ గా బదిలీలు చేశారు.ఎస్ఓ అనురాధ ను భీంగల్ బదిలీ చేయగా,భీంగల్ ఎస్ఓ స్రవంతి ని మాక్లూర్ కు బదిలీ చేశారు.ఎట్టకేలకు మాక్లూర్ కేజీబీవి అధికారులను బదిలీ చేశారు.

**ఓ ప్రధాన ఎమ్మెల్యే అండతో తప్పించుకున్న గౌతమి మేడం**

కేజీబీవిలో బంగారు గొలుసు పోగొట్టుకున్న గౌతమి సిఆర్టి మేడం ఓ విద్యార్థినిని పకీర్ బాబా వద్దకు పై అధికారుల అనుమతి లేకుండా తికుకువెళ్ళారు.అయిన ఆమెకు ఎలాంటి పనిష్మెంట్ ఇవ్వకుండా క్లీన్ చిట్ ఇచ్చి వదిలేశారు.ఈ ఘటనలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రధాన పాత్ర వహించి ప్రధాన కారకురలైన గౌతమి మేడం ను తప్పించారని అనుమానాలు వ్యక్తమయ్యాయి.



# నిజామాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా అంత రెడ్డి రాజిరెడ్డికి అభినందనలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

**కామారెడ్డి సూర్య 02**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గోనె రెడ్డి కళ్యాణ మండపం లో నిజామాబాద్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా అంతిరెడ్డి రాజిరెడ్డి ని ప్రమాణము చేసిన సందర్భంగా సన్మానము చేసిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్. గ్రంధాలయ చైర్మన్ అంత రెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ మల్ నిజాంబాద్ జిల్లా నిరుద్యోగులు విద్యార్థిని విద్యార్థులకు అన్ని విధాలుగా చదువుకోడానికి సౌకర్యాలు కల్పిస్తామని ఇరు జిల్లాల విద్యార్థులు గ్రంధాలయాలు చదువుకునే అవకాశాలు కల్పిస్తామని ఇప్పటికే ఎంతోమంది నిరుద్యోగులు ఉద్యోగుల సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియా రమేష్, పొల సుధాకర్, కోవురి జగన్, మార ప్రభు, సంతోష్, వేనురాజ్, కమలాకర్ రెడ్డి లు సన్మానించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శన

**మాచారెడ్డి సూర్య**

మాచారెడ్డి మండలం సోమర్ పేట గ్రామంలోని సబ్ సెంటర్ ను మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వైవి రావు సందర్శించారు. ఈ సందర్భంగాబుధవారం ఇచ్చే వ్యాక్సిలేషన్ టీకాల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ టీకాలపై గ్రామంలో గ్రామంలోని కుటుంబాలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ ఆశా వర్కర్స్ నిర్మల కవిత తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పంచాయతీ పరిధిలోని రూములకు కిరాయికి అప్పగింత

**రెంజల్ సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని రూములకు వేలంపాటలో ముగ్గురికి అప్పగించినట్లు గ్రామ ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ తెలిపారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలంపాట నిర్వహించగా గాంధీ చౌరస్తాలో గల ఉన్నటువంటి మూడు రూములకు వేలంపాటను పంచాయతీ కార్యదర్శి రాజేందర్రావు చేపట్టగా, గ్రామానికి చెందిన ముగ్గురికి వ్యాపార నిమిత్తం కొరకు రూములను రెండు సంవత్సరాల వరకు అప్పగించినట్లు వారు తెలిపారు. వేలం పాటలో 20వేల రూపాయలు డిపాజిట్, ప్రతినెల 1800 రూపాయలు కిరాయి చెల్లించడం జరుగుతుందన్నారు. వేలం పాటలలో నిర్వహణలో సూపర్డెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి నీ చేసిన పార్టీ బీజేపీ

**- గిరిజనుల హక్కుల సాధన బీజేపి తోనే సాధ్యం**

**- ప్రతి లంబాడా సోదరులు బీజేపీ లో సభ్యత్వం చేసుకోవాలి**

**- బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్**

**సూర్య కామారెడ్డి**

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండు ముందు గిరిజన మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతి నీ చేసిన పార్టీ బీజేపీ పార్టీకి దక్కుతుందని అన్నారు. గిరిజనుల హక్కుల సాధన బీజేపి తోనే సాధ్యం అవుతుందని అన్నారు. ప్రతి లంబాడా సోదరులు బీజేపీ లో సభ్యత్వం చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. దేశంలోని మారుమూల ప్రాంతంలో సైతం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతుందని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు, ఆదివాసీలు బీజేపీ సభ్యత్వం తీసుకోవటానికి ముందుకు వస్తున్నారని అన్నారు.



# మానవ అక్రమ రవాణ సైబర్ నేరాల అవగాహన సదస్సు

**రాజంపేట అక్టోబర్ 23 సూర్య మేజర్న్యూస్**

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) ఆధ్వర్యంలో నిర్వహించిన మానవ అక్రమ రవాణ సైబర్ నేరాల అవగాహన సదస్సు.ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ. యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాజంపేట మండల మహిళ సమాఖ్యా సమావేశంలో, సమాజంలో రోజురోజుకు పెరుగు తున్న మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఈ సమస్యల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, అవి కుటుంబాలపై, సమాజంపై పడుతున్న ప్రభా వాన్ని వివరించారు.




**- మానవ అక్రమ రవాణ పై చర్చ:**

మానవ అక్రమ రవాణ, ముఖ్యంగా బాలికలు, యువతులు ఈ సమస్యకు బలవుతున్నారు. ఈ అక్రమ రవాణా వారిని అనేక సవాళ్లను ఎదురొ్కనేటట్లుగా చేస్తోంది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులకు మానవ అక్రమ రవాణలో ఇరుక్కొనే వ్యక్తులు ఎదుర్కొనే ఇబ్బందులు, వారిని రక్షించే మార్గాల గురించి వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి యువతులను, మహిళలను ఆకర్షించి, మంచి ఉద్యోగ అవకాశాల పేరుతో వారికి మోసం చేయడం జరుగుతుందని, అందుకు కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

**- మాదక ద్రవ్యాల వినియోగం ఒక తీవ్రమైన సమస్య.**

సంస్థ అధ్యక్షురాలు సొలంకి రవళి మాదక ద్రవ్యాల వినియోగంపై మాట్లాడుతూ, ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే ఉండే ఈ సమస్య, నేడు గ్రామాల వరకు విస్తరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత, విద్యార్థులు, మరియు కుటుంబ సభ్యులు వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. ఈ వ్యసనాలు మానసికంగా మరియు ఆర్థికంగా కూడా కుటుంబాలను దెబ్బతీస్తు న్నాయని వివరించారు. ప్రత్యేకించి యువతను ఈ మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగానో ప్రభావితం చేస్తుందని, వారిని ఈ దారినుండి వెనక్కి తిప్పేందుకు సమాజంలో అవగాహన అవస రమని అన్నారు.మాదక ద్రవ్యాల కారణంగా గ్రామాలలో విద్యార్థులు చదువును వదిలి పెడుతున్నారు, వారి చదువు పై దృష్టి పోగొట్టుకొని వేరే మార్గాల్లోకి వెళ్లిపో తున్నారు. ఇది వారి భవిష్యత్తుపై ఎంతటి ప్రభావం చూపుతుందో ప్రతి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు గమనించి, తమ పిల్లలను మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉంచే ప్రయత్నం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

**- సామాజిక మాధ్యమాల విని యోగం , దాని ప్రభావం:**

సొలంకి రవళి గారు, నేటి రోజుల్లో సామాజిక మాధ్యమాల వినియోగం అధికంగా పెరుగుతుందని, ముఖ్యంగా విద్యార్థులు, యువత సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం గడిపి, తమ జీవితాలను మాయాలోకం, ఆనందం, వ్యామోహం వంటి వాటిలో నెట్టుకుంటున్నారని తెలిపారు. ఈ విధంగా వారు తమ చదువుపై దృష్టి పెట్టకపోవడం వల్ల వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలు, అందమైన వీడియోలు చూసి, పిల్లలు వారికి తెలియకుండానే సమస్యల్లో చిక్కుకుంటున్నారు. విద్యార్థులు ముఖ్యంగా, వారి వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలు లేదా వ్యక్తిగత వివరాలను ఇతరులతో పంచుకోవడం, ఆ తర్వాత ఆ సమాచారాన్ని ఇతరులు అణగదొక్కడం లేదా దుర్వినియోగం చేయడం అనేది సర్వసాధారణమై పోయిందని తెలిపారు.

**- సైబర్ నేరాలు వాటి ప్రభావం..**

సైబర్ నేరాలు, ముఖ్యంగా బ్యాంక్ మోసాలు, సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచార చోరీ వంటి వాటిపై, ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు పంపించే లింకులు, ఓటీపీలు ఇవ్వడం వల్ల సైబర్ నేరగాళ్లు బ్యాంక్ అకౌంట్లను ఖాళీ చేయడానికి అవకాశాలు ఉంటాయని, ప్రజలు ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాల వల్ల ఎవరైనా మోసపోతే, వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, లేదా www.nc rp.gov.in వెబ్ సైట్ లో పిర్యాదు నమోదు చేయవచ్చని వివరించారు. పిర్యాదు వెంటనే చేయడం వల్ల మన డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు.

**- బాల్య వివాహాలపై చర్చ..**

ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశం బాల్య వివాహాల సమస్య. బాల్య వివాహాలు నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఒక పెద్ద సమస్యగానే ఉంది. బాలికలను చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల వారి చదువు, వారి భవిష్యత్తు అన్ని రకాలుగా దెబ్బతింటుంది. ఈ అంశంపై కూడా గ్రామీణ మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించడం జరిగింది.

**- తల్లిదండ్రుల పాత్ర**

తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎక్కువగా జాగ్రత్త వహించాలని, పిల్లలు సమస్యలు ఎదుర్కొన్నప్పుడు వారికి మనోధైర్యం కల్పించాలని సొలంకి రవళి అన్నారు. పిల్లలకు వ్యక్తిగత విషయాలను ఇతరులతో పంచుకోవద్దని, వారి భద్రతపై తల్లిదండ్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు.

**- ఉపసంహారం.**

ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, ఎపీఎం సాయిలు, సంస్థ ప్రతినిధులు కొప్పుల రవి, సంజీవ్, విఠల్ రావు, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీవాణి. వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.ఇకనుంచి ప్రతి గ్రామంలో ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం, మానవ అక్రమ రవాణ వంటి సమస్యలను నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

# సరస్వతి పూజపై వివాదం

## - హెడ్ మాస్టర్ పై చర్యలు తీసుకోవాలి - విచారణ చేపట్టాలని సబ్ కలెక్టర్‌కు వినతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బుడ్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జ్ హెడ్ మాస్టర్ (హెచ్ఎం) ఖలీల్ అహ్మద్ పై గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు హెచ్ఎం ఖలీల్ అహ్మద్ విద్యార్థులకు సరస్వతి మాత పూజలు చేయరాదని చెప్పడం వివాదాస్పదంగా మారింది. ఈ సందర్భంగా విచారణ చేపట్టాలని గ్రామస్థులు సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఈ ఆరోపణలపై విచారణ చేపట్టారు. సబ్ కలెక్టర్ గ్రామస్తులతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు ఇచ్చిన సమాచారం మేరకు సరస్వతి మాత పూజలు చేసేందుకు హెచ్ఎం నుంచి నిరాకరణ వచ్చిన ట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సబ్ కలెక్టర్ వద్ద తమ అసంతృప్తిని వెలిబుచ్చారు. ఈ ఉపాధ్యాయుడిని మాకు వద్దు. అతను గ్రామ సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అని మొరపెట్టుకున్నారు. పాఠశాలలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం, విద్యార్థుల మానసిక స్థితిని దెబ్బతీస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ., ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకుంటామని, గ్రామస్థుల అభ్యంతరాలను సీరియస్‌గా పరిగణిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, ఎంఈఓ నాగేశ్వం రావు, సీఐ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## లింగంపేట్ పోలీస్ స్టేషన్లో
# విద్యార్థులకు ఓపెన్ హౌస్

**లింగంపేట్, అక్టోబర్ 23 సూర్యమేజర్ న్యూస్**



లింగంపేట్ మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగిందని ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ శాంతి భద్రతలను సంరక్షిస్తూ ప్రజల జీవితాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తూ నేరాలు,విధ్వంసాలు జరగకుండా కాపాడేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీస్ అన్నారు.పోలీస్ స్టేషన్లో పని విధానం రిసెప్షన్ సెంటర్,లాకప్ ఆయుధాలపై విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్,జమేధర్ రాజేందర్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మేము సేవా సంస్థఆర్థిక సాయం అందజేత

**ఎడపల్లి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంప్ గ్రామానికి చెందిన వినోద్ కుమార్, రజిత దంపతుల సంతానం నందిని అనే పాప బోన్ మ్యారో వ్యాధితో బాధపడుతున్న చిన్నారి చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాలని వచ్చిన శీర్షికకు, కొంతమంది పెద్దలు ఇచ్చిన సమాచారానికి మీ కోసం మేము సేవా సంస్థ స్పందించి పాప వైద్య ఖర్చుల కోసం 10000 రూపాయల ఆర్థిక సహాయం పాప బాబాయ్ శ్రీకాంత్ కి అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు గంగాధర్, పోతాజీ, శేఖర్, సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న వారికి సెల్ఫోన్ల తిరిగి అప్పగింత

**కామారెడ్డిస్ సూర్య మెజార్ న్యూస్ అక్టోబర్ 23**




కామారెడ్డి ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఈరోజు దేవుని పల్లి లోని గతంలో వారి ఫోన్లను పోగొట్టుకొని మా పిఎస్ నందు దరఖాస్తు ఇవ్వగా వారి యొక్క ఫోన్లను ఈరోజు సీఈఐఆర్ ఆప్ ద్వారా వెతికి వారికి దేవునిపల్లి పిఎస్ నందు అందజేయడం జరిగింది. ఏటి సాయన్న దేవునిపల్లి, అట్ల మనోహర్ సంతాయిపేట్, వడ్డే నరేందర్ ఈల్చిపూర్, ఎల్లం గోసంగి కాలనీ %శ్రీ%,రజాక్ అశోక్ నగర్, ప్రేమ్ దాస్ అడ్లూరు, సవరవరం పాండు, నిజాంబాద్, రమేష్ మద్నూర్ వారికి అందజేయడం జరిగింది. ఇప్పటివరకు సి ఈ ఐ ఆర్ ఆప్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను 120 రికవరీ చేసి వాటి యొక్క యజమానులకు అప్పగించడం జరిగిందని దేవునపల్లి ఎస్సై రాజు తెలిపారు.ఇక మీదట ఎవరు అయినా సెల్ ఫోన్లు మిస్ అయినట్లయితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# తాళం వేసిన ఇంట్లో 37 తులాల బంగారం నగదు చోరీ

## - కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు

**కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



కామారెడ్డి పట్టణంలోని పీఎంహెచ్ కాలనీలో నివసించే అర్నె యోగేష్ అనే వ్యక్తి అతని కుటుంబంతో సహా తేదీ 21-10-2024 నాడు ఉదయం 9:30 సమయంలో ఇంటికి తాళం వేసి, వరంగల్ వెళ్ళినారు.. నిన్న తేది 22-10-2024 నాటి సాయంత్రం 6:30 గంటలకు వారికి తెలిసిన బంధువుల ద్వారా, వారింటి తలుపులు తెరిచి ఉన్నాయని తెలియగా, వారు రాత్రికి వచ్చి చూసుకునేసరికి, ఇంటి యొక్క తాళాలు పగలగొట్టబడి ఉండగా, అట్టి విషయాన్ని ఈరోజు ఉదయం సమయంలో పోలీసు వారికి తెలియజేసి, ఇంటిలో ఉన్న దాదాపు 37 తులాల బంగారు ఆభరణాలు మరియు కొంత నగదు దొంగతనం కాబడినాయని దరఖాస్తు ఇవ్వగా, కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి సంఘటన స్థలానికి కామారెడ్డి ఎస్డిపిఓ నాగేశ్వరరావు గారు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారు, సిసిఎస్ సిబ్బంది, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది వచ్చి పరిశీలన చేసి, చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాలు మరియు పాత నేరస్తుల గురించి మూడు బృందాలుగా విడిపోయి నేరస్తుని పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేయడం జరుగుతుందిఅని పోలీసులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ముఖ్య విన్నపం ఏమనగా, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇంటికి వేసిన తాళము మరియు గేటుకు వేసిన తాళము బయటకు కనపడే విధంగా కాకుండా, కనబడకుండావేరొక సైడు వేయవలసిందిగా మరియు విలువైన ఆభరణాలు, నగదును లాకర్లలో భద్రపరుచుకోవాల్సిందిగా కోరడం జరుగుతుంది. ఈ సంఘటన స్థలానికి కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు తో పాటు కామారెడ్డి పట్టణసిఐ చంద్రశేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల నుంచి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నారు.

# సొంత తమ్ముని హత్య చేసిన అన్న

## - కేసును చేదించిన పోలీసు అధికారులను అభినందించిన ఎస్పి సింధు శర్మ

**కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సొంత తమ్ముని హత్య చేసిన నిందితునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష మరియు 5000/- రూపాయల జరిమానా ను న్యాయస్థానం విధించినట్లు ఎస్పీ సింధు శర్మ బుధవారం వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, తేదీ 01.10.2022 న అల్లం మధుకర్ తండ్రి సాయన్న, (50) ముదిరాజు, వృత్తి కూలి, గ్రామం నసురుల్లాబాద్ అతని పెద్ద కుమారుడు ప్రభాకర్ మద్యానికి బానిసై చిన్న కుమారుడి ని శివకుమారు /మృతుడుని తరచూ డబ్బులు ఇవ్వమని గొడవ పడేవాడు. చిన్న కుమారుడు పైసలు ఇవ్వడం లేదని మనసులో పెట్టుకొని. చంపాలని ఉద్దేశంతో పెద్ద కుమారుడు ప్రభాకర్/ నిందితుడు శివ కుమార్ ను కట్టేతో తలపై కన్నుపై కొట్టడంతో మరణించాడు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి,పరిశోధనలో భాగంగా మృతుని ఇంటి ప్రక్కన, గ్రామస్తులను, ఇతర గ్రామస్తులను విచారించి అల్లం ప్రభాకర్ ను నేరస్తునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ విషయములో నేరస్తుడిపై కోర్టు లో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని న్యాయ మూర్తి కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ నిందుతునికి ఐదు సంవత్సరాల కఠిన గారాగార శిక్ష , 5000 /- రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువడించారన్నారు. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ దామోదర్ రెడ్డి, ఈ కేసును సరైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బాణ స్వాద సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేకర్ , యస్ ఐ రంజిత్, ప్రస్తుత బాన్స్ వాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ , యస్ ఐ వెంకట్ రావు . కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై మురళి, సి డి ఓ కిషన్ , సలేశ్ లను ఎస్పీ అభినందించారు.

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను

# సన్మానించిన మాజీ సర్పంచులు

**బిక్కనూర్, అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన మద్ది చంద్రకాంత్ రెడ్డి ఇటీవల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బుధవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు మద్ది చంద్రకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్ది చంద్రకాంత్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో బిక్కనూర్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, లక్ష్మి దేవునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్, జంగంపల్లి మాజీ సర్పంచ్ గుండా రాజు, బస్వాపూర్ మాజీ సర్పంచ్ తుడుం స్వామి, తిప్పాపూర్ మాజీ సర్పంచ్ రాజయ్య, బాగిర్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జంగం శ్రీశైలం, పెద్ద మల్లారెడ్డి మాజీ సర్పంచ్ అలుక భూమయ్య, తలమడ్ల మాజీ సర్పంచ్ కమలాకర్ ఉన్నారు

# మహిళ అదృశ్యం

**ఎడపల్లి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



అర్చన వయసు (26) సంవత్సరాలు ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్ళిపోయిందని, ఇప్పటి వరకూ తిరిగి రాకుండా, బంధువుల ఇంటికి కూడా వెళ్లలేదని భర్త రాములు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వంశీకృష్ణారెడ్డి తెలిపారు. బయటకు వెళ్ళేప్పుడు బ్లు కలర్ చీర కట్టుకుని ఎత్తు సుమారు 5 అడుగులు ఉంటుం దని తెలియజేశారు.

# ఇంటి పన్నులు 100 శాతం పూర్తి చేయాలి

## - డిఎల్‌పిఓ సురేందర్

**నాగిరెడ్డిపేట్, అక్టోబర్, 23,సూర్య మేజర్ న్యూస్**



నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పం చాయతీ కార్యదర్శులతో డి ఎల్ పి ఓ సురేందర్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు ఎలాంటి తాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టి ప్రతిరోజు సక్రమంగా త్రాగు నీరు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. అనంతరం 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# నిజామాబాద్ గ్రంధాలయ సంస్థ చైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

**ఎడపల్లి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



నిజామాబాద్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా అంతి రెడ్డి రాజారెడ్డి ప్రమాణ స్వీకారం చేశా రు. ఈ ప్రమాణ స్వీకరోత్సవంలో ఎడపల్లి కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అనంతరం ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు నిరడి రవికు మార్, సున్నపు ఓడ్డెన్న నిజామాబాద్ గ్రంథాల య సంస్థ చైర్మన్ అత్తిరెడ్డి రాజిరెడ్డిని శాలువాతో సన్మానించి, ఆయనకు అభినందనలు తెలి పారు. అలాగే రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు కోరారు.

### బైక్ పైన నుండి కింద పడ్డ వ్యక్తి

# ప్రాణం తీవ్రత కారణం కుక్కలు

**అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్ కమ్మర్ పల్లీ**



కమ్మర్పల్లీ గాంధీ నగర్ కాలనీ చెందిన డొక్కా శ్రీను అనే వ్యక్తి కమ్మర్ పల్లీ నుండి ఎర్గట్ల రోడ్డు మధ్యలో కుక్క అడ్డం రావడంతో టీవీఎస్ మోటార్ సైకిల్ పైన నుండి స్కిడ్ అయి పడటం వల్ల తీవ్రత గురై కోమో పోవడం మరియు అశ్వస్థతకు గురి కాగా ముక్కు, నోటి నుండి రక్తసరవం శ్వాస ఇబ్బంది అవ్వడంతో 108 ఎమర్జెన్సీ కాల్ చెయ్యగ కమ్మర్పల్లీ చెందిన %జుమీ% సాగర్ పైలట్ రమేష్ స్పందించి అతనిని నిజామాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ అడ్మిట్ చేశారు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలపడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది...

# ప్రభాస్ పుట్టిన రోజు సందర్బంగా రక్తదానం చేసిన ఫ్యాన్స్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



టాలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో ప్రభాస్ కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బాహుబలి, కల్కి సినిమాతో ఆయనకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. ఇక ప్రభాస్ పుట్టిన రోజు అంటే అతని అభిమానులకు పండగే. ఎక్కడ చూసినా కటౌట్లు, పోస్టర్లు, కేక్ కటింగ్స్ కార్యక్రమాలు ఉండనే ఉంటాయి. అదే సందర్భంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తారు. తమ అభిమాన హీరో ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభాస్ డై హార్డ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రక్తదానం చేసి తమ హీరో పట్ల అభిమానం చాటుకున్నారు. ప్రతి సంవత్సరం ప్రభాస్ పుట్టిన రోజున పెద్ద ఎత్తున రక్తదానం చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఇది కదా అభిమానం అని కొనియాడారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఆసుపత్రి తరుపున ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రభాస్ డై హార్డ్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్, నవీన్, రాజు, సాయి, ఆర్.రాజు, శివ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాక్ గుర్తింపు కోసం కృషి చేయాలి

## - వైస్ ఛాన్సలర్

**బిక్కనూర్, అక్టోబర్ 23 సూర్య మెజార్ న్యూస్:**



తెలంగాణ యూనివర్సిటీకి న్యాక్ గుర్తింపు కోసం కృషి చేయాలని తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరిరావు చెప్పారు. బుధవారం మండలంలోని స్థానిక బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంపస్ లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ ని అన్ని రకాలుగా అభివృద్ధి చెయ్యాలని, అదే లక్ష్యంతో అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ప్రయోజనాల కోసం అధ్యాపకులు, అధికారులు కలిసి పని చేయాలన్నారు. యూనివర్సిటీ కి న్యాక్ గుర్తింపు వస్తే పెద్ద ఎత్తున నిధులు వస్తాయని, వచ్చే నిధులతో యూనివర్సిటీని మరింత అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్లు డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, ఉమెన్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వైశాలి, ఏపీఆర్వో డాక్టర్ సరిత, అధ్యాపకులు డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ సబిత, డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, డాక్టర్ శ్రీమాతా, శ్రీకాంత్, సునీల్ కనకయ్య సిబ్బంది పాల్గొన్నారు

# మండల మహిళా సమైక్య సమావేశం..

**రాజంపేట అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్**

రాజంపేట మండలంలో జరిగిన మహిళా సమైక్య సమావేశంలో మహిళా సంఘాల బలోపేతం, బ్యాంక్ లింకేజీ అచీవ్మెంట్, జీవనోపాధి ప్రణాళికల నిర్వహణ, మరియు రికవరీ పూర్తి చేయడం వంటి కీలక అంశాలపై ప్రధాన చర్చలు సాగాయి. ఈ సమావేశంలో డిపిఎం ఐబి సుధాకర్. గ్రామ సంఘం అధ్యక్షులు, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**మహిళా సంఘాల బలోపేతంపై ప్రధాన చర్చలు:**

ఈ సమావేశంలో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంపై డిపిఎం ఐబి సుధాకర్ ముఖ్యమైన సూచనలు ఇచ్చారు. గ్రామస్థాయి మహిళా సంఘాలు కేవలం సాంఘిక అంశాలపై మాత్రమే కాకుండా ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలోనూ చురుకైన పాత్ర పోషించాలన్న ఉద్దేశ్యంతో కార్యాచరణను రూపొందించుకోవాలని సూచించారు. గ్రామ సంఘం అధ్యక్షులు కూడా మహిళా సంఘాల ప్రాముఖ్యతను వివరించడంతోపాటు, వారి నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు.



**బ్యాంక్ లింకేజీ అచీవ్మెంట్:**

ఇప్పటి వరకు 155 సంఘాలకు 14.55 కోట్ల రూపాయల నిధులు బ్యాంకు లింకేజీ ద్వారా అందించడంపై ప్రశంసలు వ్యక్తమయ్యాయి. ఈ నిధులు మహిళా సంఘాల అభివృద్ధి మరియు జీవనోపాధి ప్రణాళికలకు ఉపయోగపడుతాయని, ఈ నిధులను సక్రమంగా వినియోగించి వారి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. బ్యాంక్ లింకేజీ ద్వారా సంఘాలు మరింత ఆర్థిక స్థిరత్వం పొందిన విధానాల గురించి వివరించారు.

**జీవనోపాధి కార్యక్రమాలు:**

సంఘాలు జీవనోపాధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా తమ ఆదాయాన్ని మెరుగుపరచుకోవాలని ఐబి సుధాకర్ మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. ఆదాయోపాధి కార్యక్రమాలలో గేదెల పెంపకం, చిన్న వ్యాపారాలు మొదలైనవాటిని చేపట్టడం ద్వారా గ్రామాల్లో ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని వివరించారు. అలాగే, శ్రీనిధి ద్వారా ఇతర రాష్ట్రాల నుండి గేదెలను తీసుకోవడం కూడా ఒక ప్రధాన జీవనోపాధి మార్గంగా చెప్పబడింది.



**రికవరీ పూర్తి చేయడం:**

సంఘాలు తీసుకున్న రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించడం అనేది చాలా ముఖ్యమని, రికవరీ పూర్తిచేయడంలో మరింత కృషి చేయాలని సమావేశంలో పాల్గొన్న మహిళా సంఘాలకు సూచనలు ఇవ్వబడ్డాయి. రుణాలను సక్రమంగా తిరిగి చెల్లించడం వలన సంఘాలకు మరింత సౌలభ్యం లభించవచ్చని, తద్వారా భవిష్యత్తులో మరింత సహాయం పొందగలుగుతారని డిపిఎం ఐబి సుధాకర్ సార్ చెప్పారు.

**గ్రామ సంఘాల అర్హత:**

ఈ సమావేశంలో అర్హత పొందిన గ్రామ సంఘాలకు రుణాలు తీసుకునే విధానం గురించి కూడా వివరాలు ఇవ్వబడ్డాయి. అర్హత పొందిన సంఘాలు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయడం ద్వారా వారి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లవచ్చని సమావేశంలో పిలుపునిచ్చారు.

**ఉపసంహారం:**

మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ, ఈ సమావేశంలో చేసిన చర్చలు మహిళా సంఘాల అభివృద్ధికి మరింత సహాయపడతాయని అన్నారు. అలాగే గ్రామ సంఘం ఈసీ సభ్యులు కూడా మహిళా సంఘాల భాగస్వామ్యంపై అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

**సమావేశంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:**

ఈ సమావేశంలో ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, సాయిలు రమేష్, బాగయ్య స్వామి, మరియు వీఓఏలు పాల్గొన్నారు.

## ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను ప్రారంభించాలి

**బిక్కనూర్, అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మండలంలోని రామేశ్వర్ పల్లి మాజీ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి చేతికి అందిన పంటను రోడ్లపై ఆరబెట్టి రోజులు గడుస్తున్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాల వల్ల ఎండిన ధాన్యం తడుస్తూ ఎండుతుందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు




## త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

**రెంజల్ అక్టోబర్ 24 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల గ్రామస్థాయి వాటర్ మ్యాన్ లకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారితో గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా చర్యలను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలోని పలు వార్డులలో బోరు మోటార్లను, చేతి పంపులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో సూపరెంటెంట్ శ్రీనివాస్, ఎంపీవో రఫీ హైమద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## 29న బీసీ కమిషన్ బృందం రాక

**నిజామాబాద్, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రంలో చేపట్టబోయే కులాల గణన పై ఆయా పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు వీలుగా ఏర్పాటైన తెలంగాణ బీసీ కమిషన్ సభ్యుల బృందం ఈ నెల 29న నిజామాబాద్ కు విచ్చేయనుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఈ నెల 29 న నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కుల గణనపై కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బీ.సీ వెల్ఫేర్ కమిషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని వెల్లడిరచారు. ఆయా కులాల స్థితిగతులపై కమిషన్ బృందానికి ప్రజలు, వివిధ సంఘాల వారు, రాజకీయ పార్టీల బాధ్యులు తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు.



## బోనాల్‌లో గాలికుంటు టీకాలు

**లింగంపేట్,అక్టోబర్ 23 సూర్య,మేజర్ న్యూస్**

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో బుధవారం గాలికుంటు టీకాలు వేసినట్టు పశు వైద్యాధికారి అనా జోనస్ తెలిపారు.గ్రామంలో 38 పాడి గేదెలకు,2 ఎద్దులకు,4 ఆవులకు గాలికుంటు టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు రవి గోపాలమిత్ర ఎజాస్,రమేష్ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం

**మాచారెడ్డి సూర్యా మేజర్ న్యూస్ అక్టోబర్, 23.**

పోలీస్ జ్ఞాపకార్థం రోజు సందర్భంగా బుధవారం మాచారెడ్డి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ విద్యార్థులకు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం మాచారెడ్డి ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ విధివిధానాలను తెలియజేయడం జరిగింది. అదేవిధంగా రోడ్డు భద్రత నియమాలు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి పరామర్శ..

**- 5 వేలు ఆర్థిక సాయం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ.**

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 23, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన కొల్పుల కాశిరాం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి 5 వెల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఆయన మాట్లాడుతూ., కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విదంగా కృషి చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడీ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గంట సాయిలు, ఓబీసీ అధ్యక్షుడు కమ్మరి భాస్కర్, యమా రాజయ్య,దేవా రాజ్,బెగారి కాశిరం,గౌతమ్ తదితరులు ఉన్నారు.

